# అడల్ట్ స్టోరీ

పతంజలి



గదినిండా వున్న ఊదారంగు వెల్తురు కళ్ళకు చల్లగా వుంది. తిరుమల రావు దిండుకామకుని కూచుని భార్యకేసి చూస్తున్నాడు.

'నీలవు వెల్తురులో స్నానంచేసిన వువ్వులాగున్నావు' అన్నాడు.

కుర్చీమీద కూచుని చిన్నిమంచంమీద పడుకున్న చిట్టికొడుక్కేసి చూస్తు వ్నదల్లా భర్తకేసి చూసి చిరునవ్వు నవ్వింది సుభద్ర.

'తిరుమలరావు భార్యలా గర్వంగా, గ్లోరియస్‌గా వున్నావు' అన్నాడు తిరుమలరావు.

'బడాయి...' అంది సుభద్ర, లేచి అక్కడనుంచి కదిలి మంచం మీద కూచుంటూ.

'పొగడ్తలకి పొంగిపోయి దగ్గిరి దగ్గిరికి చేరుతున్నావు...' అన్నాడు తిరుమలరావు అల్లరిగా.

'ఏం కాదు... నాకు నిద్రొస్తోంది... పొగడమని మిమ్మల్ని అడిగానా ఏమిటి?' అంది సుభద్ర.

'మూడు సంవత్సరాల క్రిందట ఇదేరోజున ఉహు... అలా కాదు... కథ చెప్పటం నాకు రాదు...'

'బతికించారు... మన పెళ్ళయి మూడు సంవత్సరాలయిందని నాకు చెబుతార్లా వుంది... లెండి బాబూ... నేను పడుకోవాలి...' సుభద్ర దుప్పటి సర్దింది.

'అలాకాదు... లెండి బాబూ... అనకూడదు... రండి బా...' సుభద్ర లంచం ఇవ్వడంతో మిగతా మాటలు అనలేదు తిరుమలరావు.

'పువ్వుని ముద్దెట్టుకుంటే పుప్పొడీ, పెళ్ళాన్ని ముద్దెట్టుకుంటే కుంకుమా పెదాలకూ అంటుకుంటాయి' అన్నాడు.

'అబ్బో... కవిత్వమూ... శృంగారమూ మంచి జోరుగా వుంది'

'అవ్వడేనా?' అని భార్యని చేతుల్లోకి తీసుకున్నాడు... పడుచురాత్రి పరవశించింది.

అతని చెంపలు మైనమైతే ఆమె ఊపిరి వేడికి కరిగిపోను. ఆమె ఏ వీణో అయితే ఆ రాత్రి సంగీతఝురిలో తడిచిపోను– 'నీ కన్నులయాన! నీ వలవు కస్తూరి నామముతోడు...' అన్నాడు. 'ఉరోజాల మీద పడుతున్న శిరోజాల సాక్షిగా...' అన్నాడు.

ఒట్టి కోరిక మాత్రమే కాదు... ద సెలబ్రేషన్ ఆఫ్ సోల్స్... ఆత్మల పండుగ. మానవుడి కంటే ప్రాచీనమైన ప్రేమ.... వానకు తడిచిన భూమినుంచి పరిమళం లాగ ప్రేమలో స్వప్నిస్తున్న శరీరాల మంచి సుగంధం... మూడు సంవత్సరాలయింది పెళ్ళయి. తొలి కాన్పు పంట. అక్కడ మరో చిన్న మంచం మీద నిద్రపోతున్న పసిడిగంట.

ఆరోజు... ఆఫీసుకు శెలవు పెట్టేడు. మధ్యతరగతి జాగ్రత్తకు దేవిడీమన్నా చెప్పాడు. నాలుగు చేతులతో తీసిన జీవితవు చెలమలోంచి ఊరిన దోసెడు తీపి పాయసంతోనూ వాళ్ళిద్దరూ సంతోషం చేసుకున్నారు. ఆ ఇంటి కిటికీల్లోంచి రంగుల కబుర్ల చిలకలు ఎగిరి వీధిలో చక్కర్లు కొట్టాయి. ఎంతో హుషారుగా గడిచింది పగలు.

మంచంమీదినుంచి క్రిందకు పడింది తలదిండు. జడలోంచి పడిన వూలదండ నోరుమూసుకుని చప్పుడు చెయ్యకుండా కాళ్ళ వైపు నక్కింది.

మాటలు కరువై బట్టలు బరువయ్యాయి. తిరుమలరావు జ్ఞాపకవు ముళ్ళకొరడా స్మృతిమీద చెళ్ళుమనగా గభాలునలేచి అల్మారానుంచి చిన్నపేకట్ తీసి తెచ్చాడు.

'ఏమిటది...?'

చూపించాడు మంచం మీదికి చేరబోతున్న తిరుమలరావు.

ఒక్కదగ్గిరకి చేరిన అనుభూతి పాదరసం మీద చెల్లాచెదురు చేసే దెబ్బ... వేయి అలల బాహువులతో చెలరేగిన నదిలాంటి సుభద్ర ముడుచుకుపోయింది... 'నో...' అని అరిచింది. నిద్రలోని చంటివాడు ఉలిక్కిపడ్డాడు. ఆశ్చర్యంగా చూసాడు తిరుమలరావు. సుభద్ర విరుచుకుపడింది–

'నో... ఐ హేటిట్... అదంటే అసహ్యం నాకు... దాన్ని చూస్తే బతుకులోని కృత్రిమత గుర్తొస్తుంది నాకు... బతుకులోని భయం జ్ఞాపకం వస్తుంది... బతుకులోని దుర్మార్గతా, కక్కుర్తీ జ్ఞాపకం వస్తుంది నాకు... ఐ హేటిట్ విత్ ఎవ్విరి ఫైబర్ ఇన్ మై బీయింగ్; ఐ హేట్... ఐ హేట్... ఏం సౌఖ్యం?... సుందరత ఎక్కడికి పోయిందండి? ఎందుకింత దౌర్భాగ్యంగా బతుకుని మార్చుకోవటం? అయ్యో! వుట్టినవాళ్ళకి కాక, వుడతారేమోనని... మన వెత్తుటి ఫలాల్ని చూసి మనం భయపడిపోవటం సిగ్గుచేటండీ! నాకు గుండెల్ని పిండేస్తున్నది. ఈరోజు మన పెళ్ళిరోజండీ. ఈరోజూ భయమే! ఈరోజూ కక్కుర్తే! ఈరోజూ పిరికితనమే! ఏవండీ! మనం ఎందుకిలాగ అయిపోవాలి? ఏం అలాగయిపోయారు? అయ్యో! మిమ్మల్ని ఏమీ అన్లేదు నేను– పిరికితనాన్ని ఎముకల మూలుగుల్లోకి సైతం పంపేసిన బతుకునంటున్నానండీ! పిల్లల్ని పోషించుకోలేం... నిజమే. కానీ ఎందుకంత దౌర్భాగ్యపు బతుకులు అయిపోయాయి మనవి? ఇలాగ బతుకెంత అవకాశమిస్తే అందులోనే, కుంటి కుక్కలాగ, జూలోని జంతువులాగ ఒబీడియంట్‌గా బతక్క పోతేనేం?

ఆవేశాన్నీ, కృత్రిమతనూ భయాన్నీ తట్టుకోలేక పోయింది. భరించలేకపోయింది. అతని ఛాతీమీద వాలి వెక్కి వెక్కి ఏడ్చింది సుభద్ర.

బిక్క చచ్చిపోయాడు తిరుమలరావు. బెంగటిల్లిపోయాడు. సుందరంగా హిమాలయ గుహాముఖాన గడ్డకట్టిన మంచులతలు ఎండ వేడికి ఏడ్చు

కుంటూ కరిగిపోయినట్టు ఆవేశమూ; జీవితంలోని హైన్యాన్నీ, లోపాల్నీ దాచి వుంచే యవ్వనపు మరువుదనమూ సుభద్ర ఆవేశానికి మాయం కాగా...

చేతులు మొహానికి ఆన్చుకుని కళ్ళు మూసుకున్నాడతను. ఆలోచనలు కదలటానికి సైతం భయపడే చోటు ... ఎంత భయంకరం?

కోపమూ, దుఃఖమూ కలగలేదతనికి-

జరిగిపోయిన అసహజమయిన సంఘటన కలిగించిన జుగుప్స, అసహ్యమూ అతన్ని నిండా నింపాయి.

సుభద్ర మాట్లాడదు... గది లోపలి వెల్తురు కదలదు.

అయిదు నిముషాలు పైగా అలాగ పడున్నాడతను... తరువాత తలత్రిప్పి సుభద్రకేసి చూసాడు.

మొహంనిండా భయంతో, సిగ్గుతో, ఎరువుదనంతో అసహ్యాకరంగా వుంది.

'క్రూయల్... షేమ్‌లెస్ విచ్! డర్టీ... డర్టీ... విచ్! గొణుక్కుని చివుక్కున మొహం తిప్పేసుకున్నాడు.... వెంటనే తనమీద తనకే అసహ్యం కలగగా మొహం ఏం చేసుకోవాలో తోచక గొంతు వుండై, కనుగ్రుడ్లు పడిలి వాంతి చేసుకోవాలన్న బలమైన కోరిక- సముద్రవుటలల్లాగ చిన్న, పెద్ద పేగులు... 'ఓ...క్' వాంతి కాలేదు-- లేచి కూచున్నాడు-

'కడుపులో తిప్పతూందా?' కాలుతూ సుభద్ర గొంతు.

తిరుమలరావు మాట్లాడలేదు. తలన్నా తిప్పలేదు.

'మాట్లాడరేమండీ?' అర్ధాంగిగా, ఒకే కొట్టంలోని పశువుగా సుభద్ర ఆతృత.

పెదాలు కొరుక్కున్నాడు తిరుమలరావు. లేచి వెళ్ళి మొహం కడుక్కుని, తుడుచుకుని వచ్చి మళ్ళీ పడుకున్నాడు-

'నేను బీదవాడ్ని; పిల్లల్ని పోషించుకోలేనేమోనన్న భయంతో వున్న పిరికి మొగుడ్ని, ఇంకా విను... సుందరతా, సున్నితమూ పట్టవు నాకు. భయాలే తప్ప సెంటిమెంట్లు లేవు- కక్కుర్తీ, నీచత్వమూ... తలొంచుకున్నాను గనుక భరించగలను- సిగ్గుపడను.'

సుభద్ర బెక్కుతోంది.

'ఏడుపుకూడా రాదునాకు... ఏడవాల్సిన ప్రత్యేక సమయాలని గుర్తించలేను' అన్నాడు. కాని కనుకొలకులెందుకు సలువుతున్నాయో తనకి తెలీకపోదు.

సుభద్ర అతని గుండెలమీద తలాన్చుకుని పడుకుని బెక్కుతూంది.

ఆమె బెక్కులు తీగలాగ సాగుతున్న తిరుమలరావు ఆలోచనలపై నొక్కులు.

కొంతసేపు పోయాక, ఉద్రిక్తత తగ్గిన కొన్ని నిముషాలయాక, సుభద్ర మౌనంగా వున్నప్పుడు...

సుభద్ర కొంచెం కొంచెంగా అర్థంకాసాగింది తిరుమలరావుకు. పెళ్ళయిన మూడేళ్ళకు పెళ్ళాన్ని అర్థం చేసుకోవటం ఆరంభించాడు తిరుమలరావు.

వ్రేలు సోకటాన్నీ, తీగ పలకటాన్నీ, సంగీతం వొలకటాన్నీ ఒక క్రమంలో అతను ఊహించుకోగలిగాడు.

చేతులతో ఆమె తలను గుండెలకు హత్తుకుని... 'సుభా! మైపూర్ వీక్‌లింగ్! మై పూర్ వైఫ్!' అన్నాడు.

సుభద్ర మాట్లాడలేదు గాని కళ్లు మాత్రం మూసుకుంది.

తిరిగి ఆమెకు మెలకువ వచ్చేసరికి-

తిరుమలరావు ఆమె మెడమీద ముద్దు పెట్టుకుంటున్నాడు.

కొన్ని క్షణాల తరువాత- సుభద్ర లేచి, కిటికీ అల్మారాలోంచి పేకెట్ తీసితెచ్చి తిరుమలరావు చేతిలో పెట్టింది.

ఆమె బుగ్గ కొరికాడు తిరుమలరావు.

సుభద్ర మూలిగింది- అతడ్ని చుట్టుకుంటూ.

